



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 5 ఆగస్టు 2025 పేజీలు 8


## మౌలిక వసతుల కల్పన కృషి

● అభివృద్ధి పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి ● వివేకానంద నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ● పీఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు లు అన్నారు. సోమవారం నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానంద నగర్ కాలనీలో సిసి రోడ్లు, కాలనీలోని వినాయక పార్కు లో ఓపెన్ జిమ్, కమల ప్రసన్న నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ 1వ ఫేస్ లలో సిసి రోడ్డు, పైప్ లైన్ రోడ్ హెచ్పి పెట్రోల్ బంక్ నుండి ఆల్విన్ కాలనీ రోడ్లో బీటి రోడ్ మరమ్మత్తు పనులకు, ఏ ఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఓపెన్ జిమ్ పనులకు 1 కోటి 49 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తామని అన్నారు. అభివృద్ధి పనులు వీలైనంత త్వరగా నాణ్యతతో పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా

మిగతా 2లో

## రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత

గీతం జాతీయ చర్చాగోష్ఠి ప్రారంభోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గ్రామీణ ప్రజలు, భారత రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని రాజకీయ శాస్త్ర (పొలిటికల్ సైన్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల 'సర్దార్ వల్లభాయ్ పటేల్, రైతులు, చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు'జాతీయ చర్చాగోష్ఠిని సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వల నలతో లాంఛనంగా ప్రారంభించారు.భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ,స్వాతంత్ర్యం తరువాత 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ అద్భుతమైన పాత్రను వివరించారు. రైతు ఉద్యమాలకు పటేల్ చేసిన సేవలు అంతగా వెలుగులోకి రాలేదన్నారు. చారిత్రాత్మక బార్డోలి సత్యాగ్రహం (1928)లో పటేల్ నాయకత్వాన్ని, రైతులు,భూమిలేని కార్మికుల సాధికారత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామీణ భారతదేశం జాతికి ఆత్మగా మిగిలిపోతుందని చెప్పారు. రైతులు, జాతీయ

మిగతా 2లో

42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై

## నిరాహార దీక్ష!

తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కవిత




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ జాగృతి అనేక పోరాటాలు చేసిందని , సబ్బండ వర్గాలు బాగుండాలని తెలంగాణ తెచ్చుకున్నామని తెచ్చుకున్న తెలంగాణలో జనాభా దామాషా ప్రారం ప్రతి ఒక్కరికి రాజ్యాధికారం రావాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు , ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇందిరా పార్కు వద్దగల ధర్నా చౌక్‌లో72గంటల నిరాహార దీక్ష చేస్తున్నారు కవిత. సమాజంలో సగసం జనాభా బీసీలున్నారని ఆమె అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేసారు. తెలంగాణ జాగృతి పోరాటాలతో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై అసెంబ్లీలో బిల్లు పెట్టారని ఆమె అన్నారు. సావిత్రిభాయి పూలే జయంతిని ఉమెన్స్ టీచర్స్‌డేగా ప్రకటించారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నది బీసీల ఆత్మగౌరవ పోరాటమని ఆమె అన్నారు. ముస్లీం 10శాతం రిజర్వేష్లకు

మిగతా 2లో

## హాట్‌స్పాట్లపై దృష్టి పెట్టండి

● భారీ వర్షంతో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ,ఈడీ ● మ్యాన్‌హోళ్ల మూతలు ప్రజలు తెరవొద్దు ●రంగంలోకి ఈఆర్‌టీ బృందాలు ● రోడ్లపై ఎక్కడా ఓవర్లో ఫ్లోలు జరగకుండా చూడాలి ● నీటి నాణ్యత పట్ల ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి ● హాట్‌స్పాట్లపై దృష్టి పెట్టాలని ఆదేశం





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతిని): వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మరియు ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు.భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచిం చారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.

# కలెక్టర్‌ను కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి





దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎండోస్మెంట్ ల్యాండ్స్ , కమ్యూనిటీ హాల్స్, బాచుపల్లి లోని కౌసల్య కాలనీలో ల్యాండ్ కబ్జా, గాజులరామారం లోని టి ఎస్ ఐ ఐ సి ల్యాండ్స్, దుండిగల్ మున్సిపాలిటీ, బహదూర్ పల్లి, డి. పోచంపల్లి, కైసర్ నగర్, నిజాంపేట్, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్ లలో అంగన్‌వాడీ కేంద్రం, బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు, నీటి సమస్య వంటి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం ఈస్ట్ కాలనీలో ఘనంగా శ్రీ దుర్గా పోచమ్మతల్లి తొట్టెల ఊరేగింపు

### పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహస్తినాపురం ఈస్ట్ కాలనీలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెవైఎం కో కన్వీనర్ భార్గవ్‌తేజ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా పోచమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్పూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్, శ్రీధర్‌గౌడ్‌లను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఆడ బిడ్డలకు బోనాల ఉత్సవం ఎంతో విశిష్టమైనదన్నారు. కాకతీయుల కాలంలో మొదలైన బోనాల ఉత్సవాలు నేటికి అత్యంత వైభవంగా జరుపుకుంటున్నాము. తెలంగాణ ప్రాంత వాసుల కు ఈ ఉత్సవాలు ఎంతో ప్రీతి పాత్రమైనవని తెలిపారు. మత సామరస్యానికి ఈ బోనాలు ప్రతీక అన్నారు. 189వ సంవత్సరంలోజంట నగరాల్లో మలేరియా వ్యాధి ప్రబలి తీవ్ర ప్రాణనష్టం జరిగింది. అమ్మ వారికి కోపం వచ్చిందని భావించిన ప్రజలు ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి బోనాల జాతర చేశారని, ఆ తరువాత నిజాం ప్రభువు కూడా బోనాల వేడుకలు చేసి ఈ సంప్రదాయం నేటికి వరకు కొనసాగుతుందని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చిన్నా యాదవ్, కౌశిక్, వినీల్, దిలీప్‌గౌడ్, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి చాటిన కాలనీ వాసులు

**- సింధూర్ ఎన్‌క్లేవ్ అని కాలనీకి పేరు**

**- అభినందించిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్‌లో దేశభక్తిని చాటుతూ ఎల్ పీ టీ పక్కనున్న అన్ని హై రేంజ్ అపార్ట్మెంట్లకు కలిపి సింధూర్ ఎన్‌క్లేవ్ అని పేరు పెట్టి దేశ భక్తిని చాటుకున్నారు. దీంతో సోమవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీని సందర్శించి కాలనీ వాసులను అభినందించారు. నామకరణోత్సవాన్ని ఆయన బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సింధూర్ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక వాసులు పరిసర ప్రాంత సమస్యలపై వినతిపత్రాన్ని అందజేయగా, కార్పొరేటర్ స్పందించి మాట్లాడుతూ ప్రజల సమస్యలు నా బాధ్యతగా భావిస్తానని, వాటి పరిష్కారంలో నా వంతు కృషి తప్పకుండా చేస్తానన్నారు. కార్యక్రమంలో సింధూర్ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రాములు, ఉమామహేశ్వర్ రెడ్డి, విజయసారథి, రాజగోపాల్ రెడ్డి, నరేందర్ రావు, మచ్చగిరి, చంద్రశేఖర్, సతీష్ రెడ్డి, నాగార్జున మరియు డివిజన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సివరేజ్ కనెక్షన్లు తీసుకున్న వారిపై కఠిన చర్యలు

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: బాక్స్ నాలాలు వర్షపు నీటి పారుదలకు మాత్రమే ఉద్దేశించినవని వాటిలో సివరేజ్ కనెక్షన్లు కలపడం అనేది నేరమని ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హెచ్చరించారు. సోమవారం మన్సూరాబాద్ డివిజన్ లో జడ్జెస్ కాలనీ ఫేస్-1, సహారా స్టేట్స్, హిమపురి కాలనీ ఫేస్-2 మీదుగా వర్షపు నీరు వెళ్లడానికి జిహెచ్ఎంసి నిర్మించిన బాక్స్ నాలాను పరిసర కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ఈ వర్షపు నీరు మళ్లించే బాక్స్ నాలా ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి కీలకమైనవి అయితే కొంతమంది నిర్లక్ష్యపూరితంగా లేదా అజాగ్రత్తగా ఈ నాలాలో సివరేజ్ (మురుగు) కనెక్షన్లు కలపడంతో విపరీతమైన దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారని పేర్కొన్నారు. అలా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోనగర్ రోడ్డుకు ఇరువైపులా చెత్త చెదారంతో ఉందని వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకొని క్లియర్ చేయించాలని ఇక్కడ డంప్ చేస్తున్న వారిపై సరైన నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకునేలా అధికారులు ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిసర కాలనీ వాసులు సయ్యద్ జానీ, కత్తుల రాంబాబు, శోభన్ బాబు, మధుసూదన్ రెడ్డి, కిరణ్, అజయ్, చంద్రశేఖర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఉప్పు జస్వంత్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని సోమవారం ఉప్పు జస్వంత్ కలిసి ప్రగతినగర్ సమస్యలైన స్మశానవాటిక, అంబీర్ సరస్సు ఆక్రమణలు, ప్రగతినగర్ లో దోమల సమస్య, ట్రాఫిక్ సమస్యల గురించి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతినగర్ లోని పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ని కోరడం జరిగిందని తెలిపారు. సమస్యలపై కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తన బృందానికి తెలియజేసారని అన్నారు. అంబిర్ సరస్సు దగ్గర స్మశానవాటికకు భూమిని మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చార న్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, బాచుపల్లి తహశీల్దార్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అలగే కలెక్టర్ కి నివేదిక పంపాలని నోటీసు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పు జస్వంత్, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పన కృషి

**మొదటి పేజీ తరువాయి :**వాటిని అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని , ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సొసైటీ మెంబర్లు ,ఎస్ రాజు నగర్ అధ్యక్షులు నర్సింహారావు ,సొసైటీ మెంబర్లు, కమల ప్రసన్న నాగర్ అధ్యక్షులు శేఖర్ ,సొసైటీ మెంబర్స్ ,అల్విన్ కాలనీ 1వ ఫేస్ అధ్యక్షులు వెంకటేశగౌడ్, సొసైటీ మెంబర్స్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై నిరాహార దీక్ష!

**మొదటి పేజీ తరువాయి :** ప్రత్యేకంగా బిల్లుపెట్టాలని, కాంగ్రెస్ ఈ విషయమై క్లారిటీ ఇవ్వాలని కోరారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నిరాహార దీక్షకు ఇండియన్ నేషనల్ లోక్ దళ నేత అర్జున్ సింగ్ చౌతాలా మద్దతు తెలిపారు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ ముని మనుమడు అర్జున్ చౌతాలా.ఐఎన్ఎల్డీ నేత అర్జున్ చౌతాలా.ఎమ్మెల్సీ కవిత చేస్తున్న పోరాటానిక సలాం అని ఆయన అభివాదం చేసారు. ఈ పోరాటానికి తమ భాగస్వామ్యం, సంఘీభావం ఉంటుందన్నారు. హైదరాబాద్‌లోనైనా, ఢిల్లీలోనైనా ఎమ్మెల్సీ కవిత పోరాటలకు తమ మద్దతు ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీని పెకిలించాలని కోరారు. తెలంగాణ లో కాంగ్రెస్ బీసీలను మోసం చేయడం మానుకోవాలని కోరారు. ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు. తెలంగాణ జాగృతి నేత మాధవి, తెలంగాణ జాగృతి స్టుడెంట్స్ ఫోర్స్ ప్రతినిధులు,సింగర్ యాకయ్య బృందం పాటలు జోరుగా సాగాయి.విశ్వకర్మ,చేనేత,యాదవ, మున్నూరు కాపు, నాయి బ్రాహ్మణ, గౌడ, వడ్డెర , సగర, పూసల తదితర కుల సంఘాల నేతలు, యునైటెడ్ పూలె ఫ్రంట్ ప్రతినిధులు ,సింగరేణి ప్రతినిధులు, క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు. ఢి ల్లీ జంతర్ మంతర్ వద్ద కూడా ధర్నా నిర్వహిస్తామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. వివిధ జిల్లాల నేతలు ఆమెకు మద్దతు పలికారు.

## రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత




**మొదటి పేజీ తరువాయి :**ఐక్యత పట్ల పటేల్ దృక్పథంపై ఈ చర్చాగోష్ఠిలో విలువైన చర్చలకు దారితీస్తుందని గవర్నర్ విశ్వాసం వ్యక్తం చేశారు .'మన జీవితాలను పేదలు, అణగారిన వర్గాలతో పంచుకోవడంలో ఆనందం ఉందని జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు.అంతకు ముందు,శర్మ మహాత్మా గాంధీకి విగ్రహానికి పూలుచల్లి నివాళులు అర్పించి, ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరించారు. స్టాట్యూ ఆఫ్ యూనిటీ' యొక్క విశిష్టతను గౌరవ అతిథి, గుజరాత్ ప్రభుత్వ ఇండెక్స్ - సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్ సంజయ్ జోషి వివరించారు. ఐక్యతా స్ఫూర్తిని పొందడం కోసం గుజరాత్ లో నెలకొల్పిన సర్దార్ పటేల్ స్మారక నివాళిని సందర్శించమని విద్యార్థులను జోషి ప్రోత్సహించారు. సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ కె.శ్యామ్ ప్రసాద్ పటేల్ నాయకత్వం గురించి ప్రముఖంగా ప్రస్తావించడం తో పాటు, ఆయనపై రాజ్ మోహన్ గాంధీ రచించిన పుస్తక ప్రతులను వేదికపైనున్న ప్రముఖులకు బహుకరించారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంలో అతిథులను సభకు పరిచయం చేయడంతో పాటు గీతం పురోగతిని సోదాహరణంగా వివరించారు. సెమినార్ కన్వీనర్ డాక్టర్ గుల్లం అశోక్ వందన సమర్పణతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ పండితులు, ఆలోచనాపరులు ఈ రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు. వీరిలో గుజరాత్ లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వసంత్ కుమార్ ఆర్.పటేల్, తెలంగాణలోని ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్,ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ అండ్ డీన్ ప్రొఫెసర్ షీలా రెడ్డి,హైదరాబాద్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి, ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డిబీ యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డి తదితరులున్నారు. సర్దార్ పటేల్ రైతుల పట్ల చూపిన దార్శనికత, భారతదేశ గ్రామీణ, వ్యవసాయ పరివర్తనకు దాని ఔచిత్యం తో పాటు జాతీయ ఐక్యతను పెంపొందించడంలో దాని సహకారంపై చర్చించడానికి విద్యావేత్తలు, సామాజికవేత్తలు, పరిశోధకులకు ఈ సెమినార్ ఒక వేదికను అందిస్తోంది.

# ప్రముఖ యోగా గురువు అల్లాడి పరమేశ్వర్‌కు సువర్ణ కంకణ అవార్డు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః70వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు లలిత సేవా సమాఖ్య ( సేవా సామాజిక సాంస్కృతిక సమాఖ్య సర్ సి.వి. రామన్ అకాడమీ ) వారు సువర్ణ కంకణ అవార్డు అందజేశారు.. అందులో భాగంగా ఉచితంగా యోగా శిక్షణ ఇస్తు కాలనీల వాసుల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్న సామాజిక సేవకులు, ప్రముఖ యోగా గురువు డా. అల్లాడి పరమేశ్వర్‌కు సువర్ణ కంకణ అవార్డు అందజేసినిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. నగరంలోని త్యాగరాయ గాన సభలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ, టిటిడి బోర్డు సభ్యులు రుద్రరాజు పద్మరాజు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, జానర్దన్‌రావులు పాల్గొని అల్లాడికి సువర్ణ కంకణ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు లలిత కళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మహేంద్ర వాడ వెంకటేశ్వర్‌రావు, సేవా వైభవ విశిష్ట సంస్థ అధ్యక్షులు ధారా లక్ష్మణ్ గుప్త, హోమియో వైభవ సింధు సంస్థ గౌరవ అధ్యక్షులు డా. మధు వారణాసిలు అల్లాడి పరమేశ్వర్‌కు మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డా. అల్లాడి పరమేశ్వర్‌కు అవార్డు రావడం పట్ల విశ్వజ్యోతి ఉచిత యోగా సంస్థ సభ్యులు, వనస్థలిపురం హెచ్‌ఎమ్‌డిఎ పార్క్ వాకర్స్, అసోసియేషన్ సభ్యులు శుభకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నీల రమేష్, బండారు మల్లేష్, తాల్లవల్ల బాలేశ్వర్ తదితరులు ఉన్నారు.

## జిహెచ్ఎమ్‌సి పారిశుద్ధ్య సిబ్బందికి పిపిఈ కొట్ల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎమ్‌సి శానిటేషన్ డిపార్ట్‌మెంట్ పారిశుద్య సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న పిపిఈ కిట్లను సోమవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పారిశుద్య సిబ్బంది నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని, అలాంటి కార్మికులు తమ ఆరోగ్యాలను కూడా కాపాడుకునేందుకు ఈరక్షణ కిట్లు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎమ్‌సి శానిటేషన్ విభాగం డి.ఈ నీలిమ, ఎస్ఎస్ అజీమొద్దిన్, జవాన్ యాదయ్య, బిజెపి నాయకులు గంగం ప్రేమ్‌నాద్, మహేష్‌గౌడ్, శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్, బృందావన్‌మెడోస్ కాలనీ అధ్యక్షులు శశికాంత్, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉస్మాన్‌గంజ్ శంకర్‌బాగ్ కలాన్‌లోని శ్రీ తుల్జా భవాని దేవాలయంలో అమ్మవారికి తొట్టెల సమర్పణ కార్యక్రమం

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ః శ్రావణమాసంను పురస్కరించుకుని ఉస్మాన్‌గంజ్ శంకర్‌బాగ్ కలాన్‌లోగల చారిత్రాత్మకమైన శ్రీ తుల్జా భవాని దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సజ్జన్ యోగేంద్రనాథ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా ఆదివారం తొట్టెల సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పురవీధులగుండా అమ్మవారి తొట్టెలను పోతరాజుల విన్యాసాలతో,డప్పు వాయిద్యాలతో ఎంతో అంగరంగ వైభవంగా అమ్మవారికి తొట్టెలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాపి రాంబాబు గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు హరికృష్ణ,సునీల్‌కుమార్, వినోద్‌కుమార్,శన్ను రాణి,అఖిలేష్‌కుమార్ తదితరులు పాల్గొని తొట్టెల సమర్పణ కార్యక్రమాన్ని,అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులైన రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌మేన్ రాంశెట్టి నరేందర్,ఎస్.సత్యనారాయణ,ఎస్.కె.ఆశోక్,సతీష్ మహరాజ్,దాసరి రాజ్‌కుమార్‌లను ఆలయ కమిటీవారు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సజ్జన్



యోగేంద్రనాథ్,,మాజీ చైర్మన్ పాపి రాంబాబు గౌడ్‌లు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బోనాల పండుగను ఎంతో దిగ్విజయంగా,అంగరంగ వైభవంగా నిర్వహించడంలో ఎంతో సహకారం అందించిన వారందరికి,ఎండోమెంట్ శాఖ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

# బదిలీపై వెళ్లే పోలీసులకు సన్మానం



హయత్ నగర్, మేజర్ న్యూస్: వనస్థలిపురం పోలీస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో బదిలీపై వెళ్లే పోలీసు సిబ్బంది, అధికారులను సోమవారం సీఐ లు గట్టు మల్లు శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. స్టేషన్ నుండి మొత్తం 10 బదిలీ కావడంతో వారిని సన్మానించారు.



## కార్పోరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సచివాలయనగర్ సీనియర్ సిటిజన్ ఫోరం నూతన కమిటి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీ సీనియర్ సిటిజన్ ఫోరం నూతన కమిటి సభ్యులు సోమవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను కార్పోరేటర్‌దృష్టికి తీసుకువెళ్ళారు. తమ సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసేందుకుకృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ సంక్షేమ భవనం అభివృద్ధి చేసేందుకు తగిన కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బసవయ్య, ప్రధాన కార్యదర్శి నరసరాజు, ట్రెజరర్ శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి, జాయింట్ సెక్రటరీ దనుంజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, చంద్రశేఖర్, కాలనీ మాజీ అధ్యక్షులు కూర్మారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసుల ఆపన్న హస్తం

### తమ వంతు సహాయం అందజేసిన కాలనీ వాసులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగత వారం రోజుల క్రితం చనిపోయిన శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసి సింహచారి కుటుంబానికి కాలనీ వాసులు అండగా నిలిచా రు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి కాలనీ అధ్యక్షుడు పి. క్రిష్ణ నేతృత్వంలో కాలనీ వాసులు తమ వంతు సహాయ సహకారాలు అందజేశారు. అందులో భాగంగా కాలనీ అధ్యక్షుడు పి. క్రిష్ణ 2500, జనరల్ సెక్రటరీ లక్ష్మణచారి 2000, ట్రెజరర్ బొమ్మరాజు శ్రీను వెయ్యిరూపాయలు, ఉపాధ్యక్షుడు రాజుగౌడ్ వేయి, వట్టికోటి రమేష్, పెద్దపురం చందు, బొమ్మరాజు రవితేజ, జాయింట్ సెక్రటరీ జికె రాజు, యం. దయానంద్, మణి, ప్రభాకర్ యాదవ్‌లు వెయ్యి రూపాయల చొప్పు.న, రాజశేఖర్‌రెడ్డి, చెన్నయ్యలు 5 వందల రూపాయల చొప్పున అందజేసి తమ వంతు సహాయం చేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో కాలనీ వాసులం తమకు తోచిన విధంగా సహాయం అందించామని ఈ చిన్న మొత్తం అయినా పేద కుటుంబానికి కొంత ఆసరగా ఉంటుందని, కాలనీలో ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో సాటి మనుషులుగా తమ వంతు సహకారం



అందించామని, సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు పి. క్రిష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ నేత అంబటి శ్రీనివాస్‌ను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ గారు ఇటీవల తన తండ్రి అంబటి మల్లేష్ ముదిరాజ్ గారిని కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి లోకసభ సభ్యులు ఈటల రాజేందర్ సాయంత్రం భవానినగర్‌లోని శ్రీనివాస్ నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈటల రాజేందర్ మల్లేష్ ముదిరాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం అంబటి శ్రీనివాస్ తో పాటు ఆయన తల్లి లక్ష్మమ్మ తో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అంబటి కుటుంబ సభ్యులు మరియు వారి బంధువులు కూడా పాల్గొన్నారు.



NOTICE
IN THE COURT OF HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT:AT: HYDERABAD
O.S. No. 3034 OF 2025
Between:
1. M. Choti Bai, w/o. Late Laxman Singh aged about 62years, Occ: Household. 2. M. Raja Singh,S/o. Late Laxman Singh, aged about 46years, Occ: Business R/o. H. No. 13-6-431/A/2/1, Ring Road, Karwan, Asifnagar, Hyderabad. 3. M. Rajender Singh,S/o. Late Laxman Singh, aged about 45 years, Occ: Business,P.NO 1 & 3 R/o. H. No. 13-6-43/46, Moghal Nagar, Ring Road, Karwan, Hyderabad ...Plaintiffs
And
1. The Tahsildar Asifnagar Mandal, Hyderabad District
2. Anup Singh, s/o. Sheetal Singh, aged 30 years, Occ: Business, R/o. 14-10-604, Lala Talim Dhoolpet, Hyderabad.
3. All concerned. ...Defendants
To,
All concerned.
All concerned person(s) are hereby informed that the Plaintiffs filed the above suit for Declaration to get declared as the legal Heirs of Late M. Laxman Singh who died intestate. Take notice that the matter stands posted to 26-08-2025. If anybody has any objections whatsoever shall approach before the Hon'ble court on 26-08-2025 at 10:30AM with the documentary evidence/counter/objections, failing which the matter would be decided according to law setting you exparte.
//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. MOUNIS ABIDI
Advocates & Associates
#236 'A' Class, New Malakpet,
Hyderabad-500024
(+91-9985172500

IN THE COURT OF HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE,MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
O.S.No. 512 of 2025
BETWEEN:
G. Durga and another ...Plaintiffs
And
1. Pilli Madhu Yadav
2. Eedulakanti Paramesh Yadav
3. All the Concerned
...Defendants
The General public hereby informed that G. Durga and another have filed the suit for Declaration to declare the legal heirs of the Plaintiffs as legal heirs of Late G. Shankar Yadavwho died on 04-09-2007. The case is posted for any claims are objections on 29-08-2025 from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble I Additional Senior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri on 29-08-2025 at 10:30 am failing which the matter will be decided on the material available.
(By order of the Court)
Sd/- YATA BHASKAR
PEEKA RAMAKRISHNA
PENCHALA SURENDER RAO
Advocates
H.No.LIG-97, TSIIC Colony,
Post: ECIL, Hyderabad -500062
Cell No.
9849613691/9912317626

సూర్య
www.suryaa.com
మంగళవారం
5 ఆగస్టు 2025

# కోకపేటలో భారత్‌లోనే అతిపెద్ద 3ఎం కార్ కేర్ స్టూడియో ప్రారంభం





గచ్చిబౌలి మేజర్ న్యూస్ : భారతదేశంలోనే అతిపెద్ద 3ఎం కార్ కేర్ స్టూడియో హైదరాబాద్ శివారులోని కోకపేటలో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ కార్ డిటైలింగ్ బ్రాండ్ హామీ ఎస్తెటిక్స్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే గోపనపల్లి, కొంపల్లిలో విజయవంతంగా రెండు సార్లు తమ సేవల విస్తరణ జరిపిన సంస్థ, ఇది వారి మూడవ మరియు అతిపెద్ద స్టూడియో కావడం విశేషం. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీ, ఏఐసీసీ కార్యదర్శి డా. ఎస్.ఏ. సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. వారి సమక్షంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. హామీ ఎస్తెటిక్స్ వ్యవస్థాపకుడు హర్ష్ మాట్లాడుతూ, "కస్టమర్లకు అత్యుత్తమ సేవల ఒదించాలనే లక్ష్యంతోనే మా విస్తరణ కొనసాగిస్తున్నాం. నాణ్యతాపరమైన 3ఎం ఉత్పత్తుల ద్వారా మీ వాహనానికి ప్రీమియం కేర్ అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఈ స్టూడియోలో పెయింట్ ప్రొటెక్షన్ ఫిల్మ్ , సిరామిక్ కోటింగ్, సన్‌ఫిల్మ్స్, ఇంటీరియర్ డీప్ క్లీనింగ్, మట్టింగ్, డీటైలింగ్, టింటింగ్, పెయింట్ సీలెంట్ అడ్వాన్స్, గ్లాస్ బూస్ట్, జెర్మ్ క్లీన్, అండర్‌బాడీ సైలెన్సర్ కోటింగ్, రోడెంట్ కంట్రోల్, హెడ్‌లైట్ రెస్టోరేషన్, ఫర్నీచర్ ప్రొటెక్షన్ ఫిల్మ్, ఓవర్‌ఆల్ బాడీ వాష్ వంటి విభిన్న 3ఎం అధునాతన సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాసరావు, వివిధ రంగాల ప్రతినిధులు, కార్ డిటైలింగ్ రంగానికి సంబంధిం చిన నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక యువత, కార్ ఎంథూసియాస్టులు కూడా ఈ కార్యానికి పెద్ద సంఖ్యలో హాజరై విశేష ఆసక్తిని కనబర్చారు. హైదరాబాద్‌లో ఆటోమొబైల్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, కోకపేటలో ఈ స్థాయిలో 3ఎం కార్ కేర్ స్టూడియో ఏర్పాటు కావడం నగర వాసులకు విశిష్టమైన సేవలందించే దిశగా మైలురాయిగా నిలవనుంది.

# డి సన్స్ పటోలా ఆర్ట్ వస్త్ర ప్రదర్శన షరూ

### చేనేతను మరింత ప్రోత్సహించాలి :సెలబ్రిటీ కోచ్ డాక్టర్ సంగీత కోసూరు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారా హిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్–అప్ స్పేస్ లో కొలువుదీరిన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన సెలబ్రిటీ కోచ్, నగర సోషలైట్ డాక్టర్ సంగీత కోసూరు ప్రారంభించారు. "విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రో త్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు సందర్శించి, మరింత ప్రోత్సహించాలని డాక్టర్ సంగీత కోసూరు డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో ప్రత్యేక కలెక్షన్స్ వేదికగా పటాన్ పటోలా, బంధాని, పైధాని, బనారసి, జరీ కోట, చందేరి, మహేశ్వరి, కాశ్మీరీ నేత వస్త్రాలు, లక్నోవి, కంచిపట్టు, వెంకటగిరి, డ్రెస్ మెటీరియల్స్, అజ్రక్ చీరలు, కుర్తీలు, బెడ్‌షీట్లు లతో పాటు ఆభరణాలు వంటి 10 వేల రకాల వస్త్రో త్పత్తులు అందుబాటులో ఉంటాయని తెల్షిపారు. నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని వివరించారు

## ఘనంగా జరిగిన వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో లింగా దీక్షా ధారణ సమ్మేళనం కార్యక్రమం





సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః శ్రావణమాసంను పురస్కరించుకుని ప్రతి ఏటా వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో లింగా దీక్షా ధారణ సమ్మేళనం కార్యక్రమంను చేపడుతున్నారు. అందులో భాగంగా అంబర్‌పేట్‌లో ఏర్పాటు చేసిన లింగా దీక్షా ధారణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా గురు ద్వారకా లింగా శివాచార్య స్వామి వారు విచ్చేసి,లింగా దీక్షా ధారణ చేయించి,వారికి తగిన హితోపదేశం చేశారు. ఈ సందర్భంగా సమాజ్ ప్రతినిధులు ప్రత్యేకంగా గురు ద్వారకా లింగా శివాచార్య స్వామిని ఘనంగా సత్కరించి, వారినుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేమ్లే మల్లికార్జున్,సంతోష్ జన్‌వాడే,బిరదార్ శివ,లోకేష్ పాటిల్, బిరాదార్ అనిల్‌తోపాటు గోషామహల్ నియోజకవర్గం సంఘ సేవకుడు శేమ్లే సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ శ్మశాన వాటికలో సౌకర్యాల కల్పనకు చర్యలు

### కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని హనుమాన్ నగర్ శ్మశాన వాటికలో అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాని స్థానిక కార్పొరేట ర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు .సోమవారం ఆమె, హనుమాన్ నగర్ స్మశాన వాటికలో నూతనంగా చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకు స్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ శ్మశాన వాటికలో సౌకర్యా ల కల్పన విషయమై అధికారులను ఎంతో కాలంగా అడుగుతుంటే, ఎట్టకేలకు రూ 35 లక్షల జిహెచ్ఎంసి నిధులు శాంక్షన్ చేశారని చెప్పారు. ఈ నిధులతో ఈ శ్మశాన వాటిక పూర్తిగా అభివృద్ధి చేయడం కష్టమని,అందు కే దీనిని మరింత సుందరీకరణ చేయటానికి హర్టికల్చర్, అదే విధంగా ట్రాన్స్ కో డిపార్ట్మెం ట్ ల సహాయం కూడా తీసుకుంటున్నామని చెప్పారు. ఈ నిధులతో ఈ శ్మశాన వాటికలో యాష్ రూమ్, టాయిలెట్స్, ప్రహరీ గోడ పెం పు, స్మశాన వాటిక మధ్యలో రోడ్డు నిర్మాణం, ఇంకా జిహెచ్ఎంసి, హార్టి కల్చర్ డిపార్ట్మెంట్ తరఫున మొక్కలు నాటడం, కూర్చునేందు కు బల్లలు, ఫుట్ పాత్ ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భిక్ష పతి, నర్మదా, రేఖ, లతా, రేణుక, మాజీ ప్రెసి డెంట్ సాయిబా బు, ఆర్ కె హెచ్ కాలనీ ప్రెసిడెంట్ పోశెట్టి,మల్లారెడ్డి, బండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి శంకుస్థాపనలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి వేగం అందుకుంది. షేక్‌పేట్ డివిజన్‌లోని వినాయక్ నగర్, యూసుఫ్‌గూడ డివిజన్‌లోని ఇంజినీరింగ్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ వార్డ్‌లోని అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో సి.సి రోడ్లు, బి.టి రోడ్లు, డ్రైనేజీ పైపులైన్‌ల వంటి పలు అభివృద్ధి పనులకు శనివారం రాష్ట్ర మంత్రులు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్ వెంకట్ స్వామి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్‌ఏ వి.నవీన్ యాదవ్ , రహేమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ పాల్గొన్నారు. మంత్రులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ పనులు త్వరలో పూర్తిచేస్తామని తెలిపారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రులను స్వాగతించారు. ఈ పనులు పూర్తయ్యే సరికి షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని అధికారులు తెలిపారు.

# వాసవి విద్యా ట్రస్ట్ సేవా కార్యక్రమంలో ముందుంటుంది

### వాసవి విద్యా ట్రస్ట్ ద్వారా 37 మంది విద్యార్థులకు రూ. 8.5 లక్షల స్కాలర్షిప్ పంపిణీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్, : వాసవి విద్యా ట్రస్ట్ ప్రతియేటా చేపడుతున్న విద్యా ప్రోత్సాహ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది 37 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ. 8.5 లక్షల స్కాలర్‌షిప్‌లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధికి, విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు వాసవి ట్రస్ట్ కట్టుబడి ఉందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ దుబ్బా అనిల్, చైర్మన్ కోతమాను మురళీధర్, అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం, ఖజాంచి మాచికాంతి వెంకట్రమణ పాల్గొని చెక్కులను విద్యార్థులకు అందజేశారు.

# మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనుకు చెందిన దాసారం బస్తీ మాజీ అధ్యక్షుడు యాదగిరి, బిఆర్ఎస్ నాయకుడు కుమార్ సోదరుడు సతీష్ ఆదివారం రాత్రి మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం వారి నివాసాలకు వెళ్ళారు.పార్థివ దేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.ఎమ్మెల్యే వెంట అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు,నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ,కట్ట బలరాం,వనం శ్రీనివాస్,కొలన్ భూపాల్ రెడ్డి,ఆకుల రాజు తదితరులున్నారు.

# నిరాశ్రయుల గుర్తింపు

## వారి ఆశ్రయం కోసం కార్యక్రమం చేపట్టిన బాలనగర్ పోలీసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమీషనరేట్ పరధిలో పెరుగుతున్న నిరాశ్రయుల మరణాలు, వాటి ప్రభావంతో తల్లెత్తుతున్న శాంతిభద్రతల సమస్యలను పరిష్కరించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు బాలానగర్ పోలీసులు సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిరాశ్రయుల వివరాల సేకరణ వారి పునరావాసం కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, వీధుల్లో నివసించేవారు, మానసిక వికలాంగులు, చెత్త ఏరుకునేవారు తాగుబోతులను గుర్తించి వారి వివరాలు సేకరించి, వారికి ఆశ్రయం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. మానసికంగా ప్రభావితమైన వారికి అవసరమైన వైద్య సేవలు అందించి, ఆ తర్వాత పునరావాస కేంద్రాలలో వారికి వసతి కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. **ముందు జాగ్రత్త చర్యలు :** ఈ కార్యక్రమం కింద బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్థనా స్థలాలు, మతపరమైన ప్రదేశాలను గుర్తించి, వాటికి జియో–ట్యాగింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఐ తెలిపారు. అంతేకాకుండా, ప్రార్థనా మందిరాల కమిటీ సభ్యులను ముందు జాగ్రత్త చర్యగా సీసీటీవీ కెమెరాలు, కాంపౌండ్ వాల్, గేట్, లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ చర్యల ద్వారా నిరాశ్రయుల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## నులి పురుగు నివారణ మాత్రలను పంపిణీ చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 11వ తేదిన జాతీయ నులి పురుగుల దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎంతో పకడ్బందిగా నిర్వహించాలని,ఈనెల 11వ తేదిన రంగారెడ్డి జిల్లాలో ఒక సంవత్సరం పిల్లలనుంచి 19 ఏళ్ళలోపు పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,అల్బెండజోల్ మాత్రలను ప్రతి గ్రామంలో అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని,నులిపురుగులవల్ల పిల్లల్లో ఏదుగుదల లోపించడం,మందబుద్ధి రక్తహీనత మొదలగు వ్యాధులు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్క పిల్లలకుఈ మాత్రలువేయాలని,దీని నివారణకు ప్రభుత్వం ప్రతి ఏటా రెండు పర్యాయాలు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలు,వసతి గృహాలు, అంగన్‌వాడి కేంద్రాల్లో ఈ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని,జిల్లాలో ఉన్న 157 అంగన్‌వాడి కేంద్రాల్లో 1242 ప్రభుత్వ పాఠశాలల్లో, 249 ఏయిడెడ్ పాఠశాలల్లో,80 జూనియర్ కళాశాలల్లో, 1379ప్రైవేట్ పాఠశాలల్లో,263 ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో వారికి మాత్రలు




పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సమారు ఆడ పిల్లలు,మత పిల్లలుకల్పి 86,696 మందికి ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో 1386 మంది ఆశా కార్యకర్తలు,1587 మంది అంగన్‌వాడి కార్యకర్తలు,పాల్గొని మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వేంకటేశ్వర్‌రావుతోపాటు వైద్య,విద్య,ఐసిడిఎస్ సంక్షేమ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ముద్రా లోన్ పేరిట నిండా మోసగించిన నిందితుడిని పట్టుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ముద్రా లోన్‌కింద రుణాలను ఇప్పిస్తానంటూ,మూడు పోలీస్ కమీషనరేట్ పరిధిలో అమాయకులనుంచి అందినంత దండుకుని తప్పించుకుని తిరుగుతున్న ఘరానా నిందితుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టుచేసి,అతనివద్దనుంచి ఆపిల్ ఫోన్,రెడ్‌మి మొబైల్,మారుతి బ్రీజ్ కారు,రాయల్ ఏన్‌ఫిల్డ్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....నల్గొండ జిల్లా నక్రేకల్ గ్రామానికి చెందిన షేక్ జిలాని,బ్రతుకు తెరువు నిమిత్తం 2011లో నగరానికివచ్చి,సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వరకాలనీ ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఇతను కొవిడ్ కారణంతో ఉపాధి కోల్పోయి,పలు సంస్థల్లో పనిచేసినప్పటికి ఆర్థిక ఇబ్బందులతో బ్రతుకు జీవనాన్ని కొనసాగించేవాడని డి.సి.పి. తెలిపారు. ఇతను యూ ట్యూబ్ వీడియోలను బాగా చూస్తూ,అందులో ప్రత్యేకంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వాటిని పసిగట్టి,ముద్ర లోన్ పథకాన్ని ఏంచుకుని,అమాయకులకు ముద్రా లోన్ ఇప్పిస్తున్నట్లు నటించి, అక్రమంగా డబ్బులు సంపాదించుకోచ్చనంటూ ఓ పథకాన్ని రచించాడు. అందులో భాగంగానే పలువురుకి ముద్రా లోన్ ఇప్పిస్తాననంటూ దరఖాస్తు ప్రాసెస్ సమయంలో వారివద్దనుంచి కొంతమేరకు డబ్బులు దండుకుని, ఆతర్వాత తప్పించుకుని పరారీ అయ్యేవాడని, ఇంతకుముందే ఇతనిమీద ఐ.ఎస్.సదన్,మీర్‌పేట్, చైతన్యపురి,వనస్థలిపురం,నేరెడ్‌మేట్,అల్వాల్ పోలీస్ స్టేషన్లలో ముద్రా లోన్ ఫ్రాడ్ కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఐ.ఎస్. సదన్ పోలీసులతో నిందితుడు షేఖ్ జానీని పట్టుకుని,విచారణ నిమిత్తం అతన్ని ఐ.ఎస్. పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ సెంట్రల్ జోన్ ఇన్‌స్పెక్టర్, టీమ్,ఐ.ఎస్.సదన్ పోలీసులు పాల్గొన్నారు.

## తన కుమారుడు శివశంకర్ పెళ్ళికి రావాలని ఆహ్వానం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తన ఏకైక కుమారుడు శివశంకర్ రావు వివాహానికి హాజరు కావాలని తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షు డు మోనార్ భాగ్యానంద్ రావు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి పత్రిక ను అందజేసి పెండ్లికి ఆహ్వానించారు. ఈ నెల 13 వ తేదిన మౌలాలి మనీషా గార్డెన్స్ లో తన ఏకైక కుమారుడు మోనార్ శివ శంక ర్ రావు, నాగప్రీతితో వివాహం జరగనుందని కుటుంబ సమేతంగా తప్పకుండా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించాలని భాగ్యానంద్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అమీనుద్దీ న్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, గౌలీకర్ దినేష్ కుమార్, సంతోష్ గుప్తా, నవాబ్ తదితరులు పాల్గొన్నారు



## సఫిల్ గూడ చెరువులో మురికి నీరు శుద్ధీకరణకు నిధులు మంజూరు చేయాలి

### ప్రజావాణిలో..అధికారులకు కార్పొరేటర్ శ్రవణ్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సఫిల్ గూడ చెరువు లోకి మురికి నీరు రాకుండా శుద్ధికర ణ కేంద్రానికి తరలించుటకు రూ 2 కోట్ల నిధులు మంజూరు చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. దీనికి సంబంధించి బుద్ధభవన్ లో ఇరిగేషన్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ నారాయణను కలిసి దాదాపు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టే ప్రతిపాదనలను అంద జేశారు. లేక్స్ అడిషనల్ కమిషనర్ జ్యోతిని, అదే విధంగా సికింద్రాబాద్ జోన్ అడిషన ల్ కమిషనర్ గీతా రాధికని కలిసి నిధులు వెంటనే విడుదల చేయాలని కార్పొరేటర్ కోరారు. అనంతరం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రవణ్ హాజరైనా రు. అక్రమ సెల్ టవర్స్ ఏర్పాటు వల్ల ప్రజా ఆరోగ్యం దెబ్బతింటోందని, వెంటనే వీటిని ఆపాలని కోరుతూ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందుయాదవ్, మహేష్ ముదిరాజ్, మాధవ్ యాదవ్, నర్సింహా, వెంకటేష్, విజయ్ కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :లింగోజిగూడ డివిజన్‌లోని లక్ష్మీనారాయణ కాలనీలో రూ.25 లక్షల నిధులతో వేసిన నూతన సీసీ రోడ్డును సోమవారం జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కాలనీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో వేల కోట్ల రూపాయలు ఖర్చువుతున్నాయి. మన ప్రాంతం అభివృద్ధి చెందడమే నా లక్ష్యం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పుడైనా నేరుగా నా దృష్టికి తీసుకొస్తే, వాటి పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ ముందుండటానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు.అదే విధంగా, కాలనీలో హరితపరిశుభ్రతను మెరుగుపరచే దిశగా గ్రీనరీ పెంపొందించేందుకు త్వరలోనే చెట్లు నాటించే కార్యక్రమాన్ని చేపడతానని పేర్కొన్నారు కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దేవాసి బాయ్, లలిత్ బాయ్ కాంతి భాయ్, దయాని ప్రవీణ్, అంబలాల్ పటేల్ కాంగ్రెస్ నాయకులు పలుసం శ్రీధర్ గౌడ్, రాజేశ్వరి,వసంత,వాసు, జైపాల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, రోహిత్,విష్ణు,వెంకట్, జ్యోతి రెడ్డి, కళ తదితరులు పాల్గొన్నారు.

## పోతరాజు విజయ్ ఆధ్వర్యంలోఘనంగా గౌలిపురాలో అమ్మవారికి మారు బోనాల సమర్పన కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గౌలిపురాలో సోమవారం అమ్మవారికి పోతరాజు విజయ్ ఆధ్వర్యంలో మారు బోనాల సమర్పణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పోతరాజు విజయ్,నవనీతాలు ప్రత్యేకంగా 12 బోనాలతో 16 మంది పోతురాజులతో అమ్మవారికి ప్రత్యేకంగాడప్పు వాయిద్యాలతో, పూజా,మారు బోనంను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ మారు బోనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి,ఆలే భాస్కర్,ఆలే జితేందర్,తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర నాయకులు శివకుమార్ ఆదాల,శ్యామ్ రావు,జి. వేణుగోపాల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు. మారు బోనాలను తీసినందుకు ప్రత్యేకంగా విజయ్ పోతరాజుకు భక్తులందరు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి,ఆశీర్వాదాలు అందుకున్నారు.

## సంకేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మానసిక ఆరోగ్య పట్ల అవగాహన




హైదరాబాద్,మేజర్‌న్యూస్ : సంకేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంస్థ వ్యవస్థాపకురాలు లలిత కామేశ్వరి అధ్యక్షతన, మానసా స్పెషల్ స్కూల్, మోహన్ నగర్, హైద రాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబ డింది. ఈ కార్యక్రమం ప్రధానంగా శారీరక మరియు మానసిక ఆరోగ్య పట్ల అవగాహన కలిగించే ఉద్దేశంతో రూపొంది ంచబడింది.

**ముఖ్యాంశాలు ఇవే:** సాధారణ ఆరోగ్య పరీక్షలు, దృష్టి సంబంధిత సమస్యలపై సమగ్ర పరిశీలన, కళ్ల జాగ్రత్తలపై మార్గదర్శకత మరియు ఆప్టికల్ ఎయిడ్స్ పంపిణీ , పిల్లల శారీరక, మానసిక వృద్ధిపై స్ఫూర్తిదాయకమైన కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య పరిరక్షణకు హక్కుల ఆధారిత దృక్పథం, ఈ సేవలందిస్తున్నవారిలో:

**ఓఫ్తాల్మాలజిస్టులు:** ఇమ్రాన్ ఖాన్, రామ

**సైకాలజిస్టులు:** టి. అనురాధ, లలిత కామేశ్వరి

**డెంటిస్ట్:** డాక్టర్ భాను ప్రకాష్

**జనరల్ ఫిజిషన్:** వజీర్ మొహమ్మద్, మానవ హక్కులు ఫోరం ప్రసాద్ గారు పండ్లు, బిస్కెట్లు అందించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు అవసరమైన వస్తువులు, స్పెక్టకల్స్ పంపిణీ చేయడం ద్వారా మానసిక బలాన్ని పెంపొందించే ప్రయత్నం జరిగింది.

వారి తల్లితండ్రులకు కూడా సలహా, మద్దతు అందించబ డింది. ఈ అనుభవం ప్రతి చిన్నారి మనసులో ఆశ నింపింది. మానవతా సేవకు సంకేత ఫౌండేషన్ చేస్తున్న కృషికి ఇది ఒక మంచి ఉదాహ రణ.“ఈ సంధర్భంలో లలిత కామే శ్వరి గారు మాట్లాడుతూ ‘ఇలాంటి కార్యక్రమాల ద్వారా పొందిన హృదయస్పర్శ సంతృప్తి, మాకు మరిన్ని సేవా మార్గాల వైపు మార్గదర్శనం చేస్తోంది’ అన్నారు.”

## భారత్‌లో థామస్ కుక్, గూగుల్ పే, వీసా తొలి కాంటాక్ట్‌లెస్ ఫారెక్స్ చెల్లింపులు

ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : థామస్ కుక్ ఇండియా గూగుల్ పే మరియు వీసాతో భాగస్వామ్యంలో, దేశంలోనే మొదటిసారిగా కాంటాక్ట్‌లెస్ అంతర్జాతీయ చెల్లింపులను అందుబా టులోకి తీసుకొచ్చింది. ఈ ప్రగతిశీల డిజిటల్ సేవను హైదరాబాద్‌లో ఆగస్టు 4న ప్రకటించారు. థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్ తమ ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులను గూగుల్ పే వాలెట్‌తో లింక్ చేసుకునే సదుపాయాన్ని వినియోగదారులకు అందించనుంది. ఈ భాగస్వామ్యంలో వీసా సంస్థ కీలక పాత్ర పోషించింది. వినియోగదారులు తమ బార్డర్‌లెస్ ట్రావెల్, వన్ కరెన్సీ, స్టడీ బడ్డీ, ఎంటర్‌ప్రైజ్ ఎఫ్‌ఎక్స్ వంటి థామస్ కుక్ ఫారెక్స్ కార్డులను గూగుల్ పేలో జత చేసి, ప్రపంచవ్యాప్తంగా 95కి పైగా దేశాల్లో ట్యాప్ %ఠ% పే ద్వారా లేదా ఆన్లైన్‌లో చెల్లింపులు చేయవచ్చు. వీసా ఆధారిత టోకనైజేషన్ టెక్నాలజీ ద్వారా చెల్లింపుల భద్రతను మెరుగుపరుస్తూ, ఫిజికల్ కార్డు అవసరం లేకుండా, వేగంగా సురక్షిత లావాదేవీలు నిర్వహించే అవకాశం లభిస్తుంది. ఈ సేవల ప్రారంభానికి కేంద్ర బిందువుగా నిలిచిన థామస్ కుక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ దీపేష్ వర్మ మాట్లాడుతూ “భారతదేశం డిజిటల్ చెల్లింపుల రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్ పే మరియు వీసాతో మా భాగస్వామ్యం, విదేశాల్లో ప్రయాణించే భారతీయు లకు మరింత భద్రతతో కూడిన, సులభతరమైన చెల్లింపు అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా

Thomas Cook

పెట్టుకుంది. కార్డులను వాలెట్‌లో జతచేసి మొబైల్ ఫోన్ ద్వారానే చెల్లింపులు చేసుకునే సదుపాయం వినియోగదారుల భద్రతకు పెద్ద పూనిక.” ఈ కార్యక్రమంలో థామస్ కుక్ డిజిటల్ చెల్లింపుల విభాగానికి చెందిన పలువురు ప్రముఖులు, గూగుల్ పే ప్రొడక్ట్ టీమ్ సభ్యులు, వీసా ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కొత్త సాంకేతిక పరిష్కారం భారతీయులకు అంతర్జాతీయ ప్రయాణాల సందర్భంగా టెక్నాలజీ ఆధారిత భద్రతతో కూడిన డిజిటల్ చెల్లింపుల్లో సహాయపడనుంది.

## పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ చేసిన మాధవరం కాంతారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం స్వచ్ఛ భారత్ కన్వీనర్ నర్వ పవన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్ర మం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాధవరం కాంతా రావు హాజరై విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేన్, తోట రమేష్ పాఠశాల ఉపా ధ్యాయులు రవీంద్ర, విటల్, వినోద్, అంజి రెడ్డి, రేవతి, నాగలక్ష్మి, స్వర్ణ , ప్రేమ్ , సూరిబాబు, సాయి గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలతోనే ఆరోగ్యం

**● అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవం, ●డా. అపర్ణ సి, (క్లినికల్ డైరెక్టర్ నీయోనాటాలజీ, హెడ్ ఆఫ్ నియోనాటల్ , ఇంటెన్సివ్ కేర్ యూనిట్ సినియర్ కన్సల్టెంట్ నియోనాటల్, పీడియాట్రిక్స్ కిమ్స్ కడల్స్, కొండాపూర్**

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : మేము నియోనటాలజిస్టులు పీడియాట్రిషియన్లు తల్లులూ బిడ్డల పట్ల బాధ్యత వహించే వ్యక్తులమవుతాం. ముఖ్యంగా కార్పొరేట్ హాస్పిటల్లలో పనిచేస్తున్న మేము, బిడ్డ పుట్టిన వెంటనే మాతృశిశు సంరక్షణలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకుంటాం. తల్లిపాలు తల్లి శిశు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మేము నమ్ముతూ, ఎల్లప్పుడూ తల్లిపాలను ప్రోత్సహించడంలో ముందుంటాం. అందుకే, అన్ని పరిస్థితులలో అత్యవసరాలు, సంక్షోభాలు కలిగిన సమయంలో కూడా తల్లులు తల్లిపాలు ఇవ్వగలగేలా సమాజం, కుటుంబం, వైద్యుల సహకారాన్ని పొందేందుకు మేము నిరంతరం ప్రయత్నిస్తున్నాం.దేశంలో తల్లిపాల నిష్పత్తిని మెరుగుపరచడానికి, సంరక్షించేందుకు, ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వడానికి కిమ్స్ కడల్స్ పలు కార్యక్రమాలను నిర్వహించబోతున్నది. ప్రతి గర్భిణి తన ప్రసవానికి ముందే తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో, అంటినేటల్ క్లినిక్స్, ప్రసూతి తరువాత వార్డుల్లో తల్లులతో కుటుంబ సభ్యులతో చర్చలు జరిపే కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ప్రసవ రకం ఏదైనా సరే, బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లిపాలను ప్రారంభించడాన్ని ప్రోత్సహించడం, అనవసరంగా ఫార్ములా పాలను ఉపయోగించడాన్ని నిరుత్సాహపరచడం ఈ చర్చల ఉద్దేశ్యం.ప్రసూతి తరువాత వార్డుల్లో, తల్లులు, శిశువులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోస్టర్లు, స్టాండీలు వంటి విజువల్ మెటీరియల్‌ను ప్రదర్శించడం ద్వారా తల్లిపాలపై అవగాహన పెంపొందించడం.వైద్య విద్యార్థులు, వైద్యులు, నర్సులతో క్విజ్ పోటీలు, పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించడం.పేద తరగతికి చెందిన తల్లులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.స్లమ్స్‌లో నివసించే మహిళలు, గృహ సహాయకులు, రోడ్డుపై పని చేసే మహిళలు, ఫ్యాక్టరీ కార్మికుల వంటి వారిపై అవగాహన పెంచడం.రేడియో సందేశాలు, టీవీ కార్యక్రమాలు, స్థానిక పత్రికల్లో స్థానిక భాషల్లో వ్యాసాలు రాసి, ఈ సంవత్సరం తల్లిపాల వారోత్సవం థీమ్ చుట్టూ ప్రజలతో చర్చలు జరపడం, ప్రసూతి సెలవుల చట్టం లాంటి అంశాలపై ప్రజలను అవగాహన కలిగించడం.హై స్కూల్స్‌లో విద్యార్థులకి భవిష్యత్తు తల్లిపాల ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు.పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రొఫెషనల్ ఆర్గనైజేషన్లతో కలసి ఈ సంవత్సరానికి సంబంధించిన థీమ్‌పై కార్యక్రమాలు నిర్వహించడం. తల్లిపాలు ఆరోగ్యానికి మూలం మాత్రమే కాదు, అది ప్రతి తల్లి యొక్క హక్కు, ప్రతి శిశువు యొక్క జీవనాధారం. కిమ్స్ కడల్స్ ఈ హక్కును సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంది.



## ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం - డాక్టర్ దాసి నాగరాజు



కొంపల్లి, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 2023 ఆగస్టు 26వ తేదీన చేవెళ్ల ప్రజాగర్జన సభలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో అప్పటి పిసిసి చీఫ్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన డిక్లరేషన్ అమలు ఏమైందో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చెప్పాలని, దీనిపై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి దళిత కుటుంబానికి ఇస్తానన్న రూ. 12 లక్షలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎస్సీ రిజర్వేషన్ 18 శాతంకు పెంచుతామని చెప్పి మోసం చేశారని, ప్రైవేటు సంస్థల్లో విద్య, ఉద్యోగాల విషయంలో రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని దాసి నాగరాజు మండిపడ్డారు. మాల, మాదిగ సామాజిక వర్గాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ. 750 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి మోసం చేసిందని, ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం ఇస్తానన్న ఆరు లక్షల రూపాయలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ప్రతి మండలంలో ఎస్సీ విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తామని మోసగించిందని, విద్యా సహాయం ద్వారా పదవ తరగతి నుంచి పీహెచ్డీ వరకు చదివిన విద్యార్థులకు పదివేల నుంచి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఎస్సీ విద్యార్థులను, నిరుద్యోగులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తండాలకు, ప్రతి గూడెంకు వాటి అభివృద్ధి కోసం రూ. 25 లక్షలు ఇస్తామని గిరిజన సమాజాన్ని మోసగించిందన్నారు. చేవెళ్లలో ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయకుంటే బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు సాధ్యం కాకపోతే కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో మోసపూరిత వాగ్దానాలు చేసి దళితులను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గ ప్రజలు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఘోరంగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని డాక్టర్ దాసి నాగరాజు కోరారు.

## పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మరణం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజాగుట్ట పోలీస్ పరిధిలో గురువారం మధ్యాహ్నం సమయం లో గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు మధ్యాహ్నం 1 గంట సమయంలో, 60 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి రెడ్ రోజ్ హోటల్, ఎర్రమంజిల్ సమీపంలో పడిపోయి ఉండటం గమనించిన పంజాగుట్ట పోలీసులు, ఆయనను వెంటనే గాంధీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స కల్పించారు. చికిత్స పొందుతూ ఆయన శనివారం ఉదయం 8 గంటల సమయంలో మృతి చెందారు.మృతుని కుటుంబ సభ్యుల కోసం దర్యాప్తు చేస్తున్నామని, ఎవరికైనా మృతుని కి చెందిన వివరాలు గుర్తుపట్ట గలిగినట్లయితే, వెంటనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పల్లెకు సత్కారం



తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ ను ఆదర్శ కిరణం మాస పత్రిక సంపాదకులు వంగాల బాలరాజు గౌడ్ ఆత్మీయంగా సత్కరించారు.పల్లె పుట్టినరోజు వేడుకల్లో వంగాల పాల్గొని అభినందించారు.గౌడ సామాజుక వర్గానికి పల్లె చేస్తున్న సేవలు గొప్పవని వంగాల పేర్కొన్నారు.:

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

సూర్య
www.suryaa.com



# మహీంద్రా యూనివర్శిటీలో ఘనంగా స్నాతకోత్సవం




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : అభ్యాసమే అభివృద్ధికి మార్గమని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ ప్రసాద్ తెలిపారు. మహేంద్ర యూనివర్శిటీ నాలుగో స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన "ఎన్నో ఆశలతో ప్రపంచంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు నేర్చుకోవడాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి. ఇతరులతో కలసి పనిచేసే నైపుణ్యం అలవర్చుకోవాలి. కార్యాలయాలు, సమాజాలను అవరోధాలు తొలగించేలా తీర్చిదిద్దాలి. ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పక్షుల్లా సమగ్రంగా ఎదగాలి" అని సూచించారు. జీవిత సవాళ్లను జయించగల సామర్థ్యం ప్రతి ఒక్కరిలోనూ ఉండాలన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ "ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థులే శిల్పులు. కరుణ, నైతికత, విమర్శనాత్మక ఆలోచన వంటి విలువలు విద్యార్థులు అలవరచుకోవాలి. విశ్వాసం, ఆచరణ ద్వారానే ప్రపంచ మార్పు సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులూ మేదురి మాట్లాడుతూ "భవిష్యత్తు విద్య దూరదృష్టి కలిగిన ఆలోచనలతో నిర్వచించబడుతుంది. సంప్రదాయాలను సవాల్ చేసే శక్తిని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నాం. మా విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా, సరికొత్త ప్రపంచ నిర్మాణం కోసం సిద్ధమవుతున్నారు" అన్నారు. ఈ స్నాతకోత్సవంలో టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి పాల్గొని మాట్లాడుతూ "విభాగాల మధ్య అనుసంధానం చేయగలవారు, వ్యవస్థలను ప్రశ్నించగలవారు, ఆవిష్కరణలతో ముందుకు సాగేవారి అవసరం పెరిగింది. పరిశ్రమలతో సహకారం బలపడుతోంది. టెక్ మహీంద్రా భాగస్వామిగా ఉండటం గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవంలో 943 మంది గ్రాడ్యుయేట్లతో పాటు 13 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. 21 మంది ప్రతిభావంతులుకు బంగారు పతకాలు అందించారు. ఇదే సమయంలో జీవీ ప్రసాద్, ఆనంద్ మహీంద్రా బయోటెక్నాలజీ ల్యాబ్స్‌ను ప్రారంభించగా, సెంటర్ ఫర్ రిస్క్ మేనేజ్‌మెంట్‌కు ఆనంద్ మహీంద్రా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, పలువురు అతిథులు హాజరయ్యారు.

## గ్లోబల్ టెలికం భాగస్వామ్యాలతో, ఎక్స్‌టెలిఫై టెక్నాలజీ రంగంలో విస్తరణకు అడుగులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతి ఎయిర్‌టెల్ యొక్క పూర్తి యాజమాన్యంలో ఉన్న డిజిటల్ అనుబంధ సంస్థ ఎక్స్‌టెలిఫై కీలకమైన డిజిటల్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను ప్రారంభించింది. ఇవి వ్యాపారాలు మరియు ప్రపంచవ్యాప్తంగా టెలికాం సంస్థల డిజిటల్ మార్పులను వేగవంతం చేయడానికి రూపొందించబడ్డాయి. ఎయిర్‌టెల్ క్లౌడ్' అనే సావరిన్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్‌ను పరిచయం చేస్తూ, భారతదేశంలోని సంస్థలకు 40% ఖర్చు తగ్గింపు హామీ ఇస్తోంది. ప్రధాన ఆవిష్కరణల తత్వాలు: ఇండియాలో నిర్మితమైన సావరిన్ క్లౌడ్: నిమిషానికి 14 బిలియన్ లావాదేవీలకు సామర్థ్యంబీ 300 మంది క్లౌడ్ నిపుణుల ద్వారా నిర్వహణ. ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్‌లు: టెలికాం సంస్థలకు చర్న్ తగ్గించడంలో, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో మరియు ఆదాయాన్ని పెంచడంలో సహాయపడతాయి. మూడు గ్లోబల్ భాగస్వామ్యాలు: సింగ్టెల్ (సింగపూర్), ఫీల్డ్ టీమ్ల కోసం ప్లగ్–అండ్–ప్లే ఏఐ సామర్థ్యాలు, రియల్ టైమ్ ట్రాకింగ్, ఫ్లీట్ ఆప్టిమైజేషన్. గ్లోబ్ టెలికాం (ఫిలిప్పీన్స్), ఎక్స్టెలిఫై సర్వ్ అనే కస్టమర్ సర్వీస్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం, ఇంటెలిజెంట్ డేటా, ఓమ్ని–ఛానల్ అనుభవం. ఎయిర్‌టెల్ ఆఫ్రికా (14 దేశాలు) 150,000 మంది ఫీల్డ్ టీమ్‌లను డేటా ఇంజిన్, వర్క్ మరియు ఐక్యూ ప్లాట్‌ఫామ్‌లతో శక్తివంతం చేయడం. నాయకత్వ వ్యాఖ్యలు: గోపాల్ విట్టల్, వైస్ ఛైర్మన్ %ు% ఎండీ, ఎయిర్‌టెల్: భారతదేశంలోని వ్యాపారాలకు మరియు గ్లోబల్ టెలికోలు మాకు నమ్మకంగా ఆధారపడగలిగేలా టెల్కో–గ్రేడ్ క్లౌడ్ పరిష్కారాలను అందించడం మా ప్రయాణంలో కీలకమైన మైలురాయి. ఎన్ జి టియాన్ చోంగ్, సిఇఒ, సింగ్టెల్: ఏఐ ఆధారిత వర్క్‌ఫ్లోలు మా ఫీల్డ్ ఇంజినీర్ల సామర్థ్యాన్ని పెంచి కస్టమర్ సేవను మెరుగుపరుస్తాయి." ర్ల్ క్రూజ్, సిఇఒ, గ్లోబ్ టెలికాం: ఈ భాగస్వామ్యం ఫిలిప్పీన్స్ లో




వినియోగదారులకు మరింత తెలివైన, సత్వరమైన సేవలను అందించడంలో మాకు బలాన్నిస్తుంది. జాక్వెస్ బర్కుయిజెన్, సిఇఓ, ఎయిర్‌టెల్ ఆఫ్రికా: మిలియన్ల మంది ఆఫ్రికా వినియోగదారుల జీవితాలను మెరుగుపరిచే డిజిటల్ పరిష్కారాల కోసం ఎక్స్‌టెలిఫై మా ప్రధాన భాగస్వామిగా మారింది.

# సభ్యత్వ నమోదు కోసం త్వరలో జిల్లాల పర్యటన

## అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ సభ్యుల సభ్యత్వ నమోదు కోసం త్వరలో తెలంగాణ లోని జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నట్లు అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా వెల్లడించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ రాఘవ రత్న టవర్‌లో అగర్వాల్ సమాజ్ మీటింగ్ హాల్‌లో అగర్వాల్ సమాజ్ కమిటీ సభ్యుల కార్య నిర్వాహక కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లో విడతల వారీగా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడతామని పేర్కొన్నారు. అగర్వాల్ సమాజ్ భవిష్యత్ ప్రణాళికల గురించి తెలిపి సభ్యత్వ ప్రచారాన్ని పెంచాల్సిన అవసరాన్ని ఈ సమావేశంలో ఆయన వివరించారు. ఈ సమావేశంలో సభ్యత్వ రుసుమును ఒక సంవత్సరానికి రూ. 350 నుండి రెండు సంవత్సరాలకు రూ. 21కి తగ్గించడంపై చర్చ జరిపారు. కుటుంబంలో 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సభ్యత్వం తప్పనిసరి చేయడం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి ఉచితంగా సభ్యత్వం కల్పించడం వంటి సమస్యలపై చర్చ జరిగింది. సమాజంలోని సభ్యులందరితో కలిసి పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ప్రివిలేజ్ కార్డును అందించడంపై కూడా చర్చించారు. అనంతరం అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ ప్రారంభంపై చర్చించారు.

## కలుషిత నీటి సరఫరాను నియంత్రించాలి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో గత కొద్ది రోజులుగా కలుషిత మంజీరా నీరు సరఫరా అవుతోందని, జలమండలి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసు కోవాలని స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కోరారు. కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు సోమవారం ఆయన, జలమండలి జిఎం సునీల్ కుమార్, మేనేజర్ నవీన్ తో కలిసి వెళ్లి సమస్యను పరిశీలించారు. అంతకు ముందు కార్పొరేటర్, ప్రజావాణి లో జలమం డలి జిఎంకు ఈ సమస్యపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజు, ఉమర్, కృష్ణవేణి, సంతోషి, యాదమ్మ, కుమార్, బబితా, కిషోర్, తదితరులు పాల్గొన్నారు



## సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా రమావత్ సక్రు నాయక్ ఎన్నిక



హయత్ నగర్, మేజర్ న్యూస్: సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా హయత్ నగర్ నివాసి రామావత్ సక్రు నాయక్ ఎన్నికయ్యారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్లో నిర్వహించిన జిల్లా 17వ మహాసభ లో 65 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. కాగా, తన ఎన్నికకు సహకరించిన రంగారెడ్డి జిల్లా పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలుకు సక్రు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## గాయని ప్రసన్న ఆరోహి అరుదైన రికార్డ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సాంస్కృతిని యువతరంలో అవగాహన కల్పించడానికి, పరిరక్షించడానికి సాంస్కృతిక సంస్థలు కృషి చేయాలని తెలంగాణ శాసన మండలి సభ్యులు తెలంగాణ మొదటి శాసన మాజీ సభాపతి ఎం. మధుసూదనాచారి అన్నారు. సోమవారం కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్లో గాయని ప్రసన్న ఆరోహీ నిర్విరామంగా 12 గంటల పాటు ఆగకుండా తెలుగు, తమిళం, కన్నడ భాషలలో సినీ పాటలను పాడినందుకు వండర్ బుక్ ఆఫ్ రికార్డులు స్థానం లభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మానసిక ఉల్లాసం కై పాత సినీ పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్య ప్రసన్న ఆరోహి మ్యూజికల్ ఆర్ట్స్ మరియు కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించినందుకు సమన్వయకర్త బింగి నరేంద్ర గౌడ్ ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ను ప్రసన్నకు అందజేశారు. అమెరికా పర్యట పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఈ సందర్భంగా గాయని ప్రసన్నకు ఒక సందేశం పంపుతూ, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు ఇంచార్జ్ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అభయ బంజారా క్లబ్ 320%బా% ఇన్చార్జ్ డాక్టర్ కటకం భాస్కర్, కోఆర్డినేటర్ బత్తుల హేమంత్, జి వేణుగోపాల్, విజయ్, మరియం బాబు, శ్రీనివాస్ తదితరులు గాయని ప్రసన్నకు శాలువా పూలమాలతో సన్మానించి అభినందించారు.

## మురుగు నీరు పారుదలకు చర్యలు తీసుకోండి

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతం నగర్ డివిజన్ పరిధిలోని చిన్మయి మార్గంలో మురుగు నీటి ప్రవాహం సజావుగా బయట కు వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. సోమవారం డీసీ జకియా సుల్తానా అధ్యక్షతన మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కార్పొరేటర్ ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్ పరిధి లోని చిన్మయి మార్గ్ లో వెంట్ చిన్నగా ఉండడం వల్ల వర్షపు నీటి ప్రవాహం సజావుగా ప్రవహించడం లేదన్నారు. వెంట్ వెడల్పు పెంచడానికి అడ్డుగా ఉన్న రెండు ఇండ్లను మార్కింగ్ చేశారని, వారికి నష్ట పరిహారం చెల్లించి వెంట్ వెడల్పు పెంచి మురుగు నీటి ప్రవాహం సజావుగా వెళ్ళేలా తగు చర్యలు. తీసుకోవాలని కార్పొరేటర్, మల్కాజిగిరి డిసి జకియా సుల్తానా, ఏసీపీ శ్రీని వాస్, ఈఈ లక్ష్మణ్, టిపిఎస్ సంగీత, డిఈ లౌక్యకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రామయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మాగంటి రాజకీయాల్లో హుందాతనానికి మారుపేరుగా నిలిచారు

## ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మాగంటి ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయాల్లో హుందాతనానికి మారుపేరుగా నిలిచారని మాగంటి గోపీనాథ్ సంతాప సభలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ పిజెఆర్ గ్రౌండ్స్ లో నిర్వహించిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సద్దార్ ల సంతాప సభ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, జూబ్లీ హిల్స్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డిలు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సద్దార్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఇంట్లో కుటుంబ సభ్యుడిగా మెలుగుతూ ప్రతి ఒక్క నిరుపేదను ఆదుకున్న నిరాడంబర నాయకుడు గోపీనాథ్ అని అన్నారు. ఇంటికి వెళ్ళిన ప్రతి ఒక్కరిని ఉట్టి చేతులతో పంపించకుండా తోచిన సాయం చేస్తూ అందరిని తనవారిగా చూసుకున్న నాయకులు మాగంటి గోపీనాథ్ అని అన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై మరోమారు బిఆర్ఎస్ జండాను ఎగురవేసి, మాగంటి గోపీనాథ్ కు అంకితం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతా మాగంటి గోపీనాథ్, గోపీనాథ్ కుటుంబసభ్యులు, మహమ్మద్ సద్దార్ కుటుంబ సభ్యులు, కార్పొరేటర్లు దేదీప్య రావు, రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శ్యామ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, సీనియర్ నాయకులు అబ్దుల్లా సోహెల్, ఖదీర్ భాయ్, మహిళా నాయకురాలు మేరీ లతో పాటు పలు డివిజన్ల చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేస్తే చూస్తూ ఊరుకోం

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేస్తే చూస్తూ ఊరుకోం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ రామాలయం నూతన దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా,కొన్ని రోజుల క్రితం చేపడుతున్న పనుల్లో ఒక ప్రైవేటు వ్యక్తి దేవాలయం మధ్యలో నుంచి దారి కావాలని, లేనిపక్షంలో డబ్బులు ఇవ్వాలని దేవాలయ సభ్యులను కొన్ని రోజులుగా ఇబ్బంది పెడుతున్నారు. ఈ వివాదం స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తేవడంతో సోమవారం ఎమ్మెల్యే స్థానిక జీ.హెచ్.ఎం.సీ. అధికారులచే ఆ ప్రాంతంలో పర్యటించారు. ఆ ప్రైవేటు వ్యక్తులు మాకు గుడి ఆవరణ నుంచి రోడ్డు ఇవ్వాలని అడిగిన నేపథ్యంలో, దానికి సంబంధించిన పత్రాలు అధికారులు పరిశీలించి ప్రైవేటు వ్యక్తుల దగ్గర ఉన్న పత్రాలు నకిలీ అని తేల్చిచెప్పారు. గతంలో ఆ దేవాలయం పక్కన ఉన్న రోడ్డు ఆక్రమించి నూతన ఇంటి నిర్మాణం చేపట్టి మరొకరికి విక్రయించడం జరిగిందని దేవాలయం సభ్యులు ఆరోపించారు. అనంతరం అధికారులు పత్రాలు పరిశీలించి వారికి రోడ్డు ఇవ్వాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. నిర్భయంగా దేవాలయం నిర్మాణం చేసుకోవచ్చు. మళ్ళీ దేవాలయం నిర్మాణ పనుల్లో ప్రైవేటు వ్యక్తులు జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పక్కన ఉన్న రజక,కుమ్మర స్మశానవాటిక వద్ద వంద గజాల స్థలం ఇట్టి వ్యక్తులు కబ్జా చేసినట్లు తెలిపారు. అందులో నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి కూల్చినట్లు తెలిపారు. అదే స్థలంలో నూతన నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నాలు చేస్తున్న సందున ఆ స్థలం కాపాడాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ,వెంటనే ఆ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. రామాలయం స్థలంలో నిర్మాణం చేపట్టుకోవచ్చని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ, టౌన్ ప్లానింగ్ అధికారి విజయలక్ష్మి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, జగదీశ్వర్, శంకరయ్య, యాదయ్య,సుదర్శన్,రాములు గౌడ్,రాజు గౌడ్,భవాని శంకర్,లక్ష్మయ్య గౌడ్,పాండు గౌడ్,శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# జనహిత యాత్రతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం

## -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ పేర్కొన్నారు.ఈ విషయమై ఆమె సోమవారం మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ప్రారంభమైన ఈ యాత్ర ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రజలకు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన,ప్రస్తుత 18 నెలల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల మధ్య తేడాను వివరిస్తున్నారని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పేదలకు సన్నబియ్యం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రైతు భరోసా అందిస్తున్నామని గుర్తు చేశారు.అంతేకాకుండా,అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.పూలే,మహాత్మాగాంధీ,అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె అన్నారు.బీసీ రిజర్వేషన్లు, హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి సనత్ నగర్ నియోజకవర్గం నుంచి 50 మంది కార్యకర్తలతో కలిసి వెళ్తున్నామని,రాష్ట్రం నుంచి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.బీసీలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని,ఇందులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్ళని, వారి మద్దతు ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు.

# నూతనంగా మౌలాలికి పోలీస్ స్టేషన్ మంజూరు , సీఐగా సైదయ్య బాధ్యతల స్వీకారం

## మైనంపల్లి హన్మంతరావును మర్యాద పూర్వకంగా కలిసిన సీఐ సైదయ్య

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజక వర్గంలోని మౌలాలికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరైంది. ఈ మేరకు సోమవారం మౌలాలి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సైదయ్య నియమితులైనారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇన్స్పెక్టర్ సైదయ్య మర్యాద పూర్వకంగా, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఇన్స్పెక్టర్ కు సూచించారు. మౌలాలి వార్డు కార్యాలయా న్ని తాత్కాలికంగా మౌలాలి పోలీస్ స్టేషన్ కోసం కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ను కోరారు. తన వినతికి కమిషనర్ సానుకూలంగా సమ్మతించారని ఆయన చెప్పారు. మౌలాలి పోలీస్ స్టేషన్ కోసం కోటి న్నర రూపాయలు నిధులు మంజూరైనాయ ని, మౌలాలిలో ఉన్న కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కనున్న ఖాళీ స్థలంలో భవన నిర్మాణం చేపడతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చిన



తర్వాత, పంద్రాగస్టున పోలీసు స్టేషన్ శాశ్వత భవన నిర్మాణ పనుల కు శంకుస్థాపన చేస్తారని మైనంపల్లి హన్మం త రావు వెల్లడించారు. మైనంపల్లికి కృతజ్ఞతలు తెలిపిన మౌలాలి వాసులు : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మౌలాలిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం సంతోషంగా ఉందని, దీని కోసం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు మౌలాలి వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయడం ఎంతో సంతో షంగా ఉందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# డ్రైనేజీ,పైప్ లైన్ సమస్యలను పరిష్కరించాలి



## ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు జగదీశ్వర్ గౌడ్ వినతి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం ఏ.రేవంత్ రెడ్డి దిశ నిర్దేశం అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం హఫీజ్ పేట్ లోని జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీరా పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులపై జీఎం, డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072